క్లుప్తంగా

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు

సరుబుజ్జిలి: గణిత పితామహుడు రామానుజం జయంతి సందర్భంగా మండలంలోని గోనెపాడు హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ముందుగా రామానుజం చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.కైలాసం, బయాలజీ అధ్యాపకుడు ఎస్.లక్ష్మణరావు, సీఆర్‌ఎంటీ చిన్నారావు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

సారవకోట: అలుదు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త వరుదు బాజ్జీరావు జ్ఞాపకార్థం ఆయన జయంతిని పురస్కరించుకుని కుమారులు దేవీప్రసాద్, వంశీకృష్ణలు మంగళవారం 200 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఏటా వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి జయంతి రోజున ఉచిత మెడికల్, రక్తదాన, కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుంటారు. కార్యక్రమంలో సర్పంచ్ సాగిపల్లి దండాశి, వైఎస్సార్‌సీపీ నాయకులు రావాడ శ్రీనివాసరావు, యాళ్ల శ్యామసుందరరావు ఉన్నారు.

ఓవీపేటలో మేలుకొలుపు



మేలుకొలుపులో పాల్గొన్న భక్తులు

సరుబుజ్జిలి: బూర్జ మండలంలోని ఓవీపేట గ్రామంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం మేలుకొలుపు కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. ముందుగా వేంకటేశ్వరస్వామి వారికి సమస్రనామార్చనలు, పాశురాలు చేపట్టారు. అనంతరం స్వామివారి నామసంకీర్తనలతో గ్రామపురవీధుల్లో నగర సంకీర్తన చేశారు. కార్యక్రమంలో మండలపరిషత్ ఉపాధ్యక్షుడు బుడుమూరు సూర్యరావు పాల్గొన్నారు.

శ్రీశయనుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న డీపీ దేవ్

జలుమూరు: శ్రీశయన కుటుంబాల సంక్షేమంతోపాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీశయన సంఘం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డీపీ దేవ్ అన్నారు. శ్రీముఖలింగంలో శ్రీశయన సామాజిక వర్గం కుటుంబాలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ పింఛన్, గృహాల మంజూరుకు కృషి చేస్తానన్నారు. గ్రామం నుంచి వలస వెళ్లిన కుటుంబాలకు ఆసరా కలిగించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తొలుత శ్రీముఖలింగేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారురు. శ్రీశయన సంఘం నాయకులు బంటుపల్లి సత్యన్నారాయణ, మండల కన్వీనర్ మూల లింగమూర్తి, రాము ఉన్నారు.

మెగా రక్తదాన శిబిరం రేపు

సారవకోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 21వ తేదీన సారవకోట మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ మంగళవారం తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు ఒత్తిడిని జయించాలి



విద్యార్థులకు సూచనలు చేస్తున్న భూపతిరావు

పొందూరు: చదువు విషయంలో విద్యార్థులు ఒత్తిడిని జయించి ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా పరీక్షలు రాయాలని మానసిక నిపుణులు బొడ్డేపల్లి భూపతిరావు అన్నారు. తోలాపి జెడ్పీ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు పరీక్షలు అంటే భయం విడవాలి అనే అంశంపై అవగహన కల్పించారు. భయాన్నివీడి ధైర్యంగా పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధిస్తారన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి ప్రదాత సీఎం జగన్

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- అక్కివరంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పార్టీలకు అతీతంగా.. అర్హతే ప్రామాణికంగా తీసుకుని ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని చెప్పారు. అక్కివరం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వపరంగా కుటుంబాలకు అందించిన సంక్షేమాన్ని వివరించారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా..లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. అర్హులందరికీ సంక్షేమం చేరువయ్యేలా చూడాలన్నారు. సాంకేతికపరమైన కారణాలతో అర్హులైన లబ్ధిదారులు సంక్షేమానికి దూరం కాకుండా చూడాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, అభివృద్ధి, సంక్షేమ సమస్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు, ఏవో మోహనరావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, ఏపీఎం కూర్మారావు, స్థానిక సర్పంచ్ గురుగుబెల్లి జయ, ఎంపీటీసీ సభ్యురాలు తాండ్ర లక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు నీలారావు, నవీన్, తాండ్ర గోవిందరావు, పైడి వెంకటరమణ, తాండ్ర రామారావు, తేజేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, గురుగుబెల్లి కుమార్, ఎన్ని రామచంద్రరావు, చిగురుపల్లి దశరథ, బెండి జయరాం, రమణ, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

బోర్డు బంగ్లా స్థలాన్ని కాపాడాలి



బోర్డు బంగ్లా స్థలం వద్ద ఎంపీడీవోతో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

నరసన్నపేట: నరసన్నపేట నడిబొడ్డున ఉన్న బోర్డు బంగ్లా స్థలాన్ని కాపాడాలని, దీనికి అవసరమైన సహకారం అందిస్తామని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అధికారులతో అన్నారు. ఎంపీడీఓ బి.మధుసూదనరావు, పంచాయతీ ఈవో సవర చిన్నారావు, ప్రజాప్రతినిధులతో కలిసి పట్టణంలోని బోర్డు బంగ్లా స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. ఆమదాలవలసకు చెందిన కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి, సర్వే నంబర్లు మార్చేసి జిల్లా పరిషత్‌కు చెందిన విలువైన బోర్డు బంగ్లా స్థలాన్ని కాజేయడానికి చూస్తున్నారని ఎంపీడీవో దృష్టికి కృష్ణచైతన్య తీసుకెళ్లారు. దీంతో ఈ స్థలంపై కృష్ణచైతన్య స్థానికంగా కూడా ఆరా తీశారు. అందరూ ముక్త కంఠంతో ఇది ప్రభుత్వ స్థలమని, ఇక్కడ పూర్వం స్కూల్ ఉండేదని, బ్రిటిష్ కాలంలో ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టేవారని తెలిపారు. ఈ స్థలాన్ని కాపాడు కోవడానికి అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. దీంతో స్పందించిన కృష్ణచైతన్య తమవంతు పూర్తి సహకారం అందిస్తామని ఎంపీడీవోకి హామీనిచ్చారు. ఎంపీపీ ఆరంగి మురళి మాట్లాడుతూ.. ఈస్థలపై హక్కులు ఉన్నాయంటున్న వారితో స్థానికంగా ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకత్వానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అధికారికంగా ఈ స్థలాన్ని కాపాడుకుంటామని, అన్యాక్రాంతం కానీయమన్నారు. అధికారులకు పూర్తిగా సహకరిస్తామని చెప్పారు. ఈస్థలంపై కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఎంపీపీ కోరారు. కోర్టు పరంగా ముందుకెళ్తామని ఎంపీడీవోకి ఎంపీపీ, కృష్ణ చైతన్య సూచించారు.

ఆకట్టుకున్న గణితావధానం



తిరుపతిరావు మాస్టారును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

హిరమండలం: అవలంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ గణిత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గణిత దశావధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బి.గొల్లవాడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మడ్డు తిరుపతిరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గణితంలో దశ అంశాలపై అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో జవాబులిచ్చారు. వరుస క్రమంలో జవాబులు చెప్పడం అందర్నీ ఆకట్టుకుంది. ఘన మూలాలు, మనోసంకలనం, పంచ మూలాలు, దత్తాంశభిన్నాలు, వారగణన వంటి ప్రశ్నలను విద్యార్థులు సంధించగా.. తిరుపతిరావు మాస్టారు తనదైన రీతిలో సమాధానాలిచ్చారు. అనంతరం అవధాని తిరుపతిరావును సన్మానించారు. కార్యక్రమంలో మాధవరావు, కృపానందం, ధనుంజయరావు,శర్మ, రమణమూర్తి, రత్నకుమార్,సత్యనారాయణ పాల్గొన్నారు.

గణితంపై ఆసక్తి పెంచుకోవాలి

కొత్తూరు: గణితంపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని వక్తలు అన్నారు. నివగాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత శతావధాని మడ్డు తిరుపతిరావు మంగళవారం ఇచ్చిన గణిత శతావధాన కృత్యాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. లెక్కలను సులువుగా చేసే విధానం అలరించింది. అనంతరం తిరుపతిరావును హెచ్‌ఎం సువ్వారి నిర్మల, ఉపాధ్యాయులు సత్కరించారు.

ప్రపంచ బుక్‌లో రాణాప్రతాప్‌కు చోటు



రాణాప్రతాప్‌కు ధ్రువపత్రం అందజేస్తున్న దృశ్యం

హిరమండలం: హిరమండలానికి చెందిన యువకవి రాణా ప్రతాప్ ప్రపంచ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవితోత్సవం చేపట్టారు. అందులో పాల్గొన్న రాణాప్రతాప్ 'మనందరి బాధ్యత సామాజిక పరిరక్షణ' అనే కవితా శీర్షికతో కవితాగానం చేశారు. తెలుగు సాహితీ కళాచరిత్రలో 30 గంటల 30 నిమిషాల 30 సెకెండ్ల పాటు నిర్విరామంగా కవితాగానం సాగింది. దీంతో ఆమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ టాలెంట్ రికార్డ్స్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్‌అకాడమీ తానా, కల్చరల్ టాలెంట్స్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ రాణాప్రతాప్‌పేరిట నమోదయ్యాయి. ఈ సందర్భంగా రాణాప్రతాప్‌ను నిర్వాహకులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి, ఈశ్వరి పాల్గొన్నారు.

339 ట్యాబ్‌లు సరఫరా



హెచ్‌ఎంలకు ట్యాబ్‌లను అందజేస్తున్న దృశ్యం

సారవకోట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందించేందుకు 339 ట్యాబ్‌లు సరఫరా అయినట్లు ఎంఈవో ఎంవీ రమణ తెలిపారు. ఈ నెల 21న ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అందించేందుకు వీటిని మండలానికి కేటాయించారన్నారు. వీటిని చిన్న కిట్టాలపాడు, అలుదు, బుడితి, సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, సారవకోట కేజీబీవీ, వాండ్రాయి, బద్రి, కిడిమి, కిన్నెరవాడ, తర్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అందజేస్తామన్నారు. వచ్చిన ట్యాబ్‌లను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు.

భవిత కేంద్రం సమస్యలు పరిష్కరించాలని వినతి

కొత్తూరు: మండల కేంద్రం కొత్తూరు భవిత కేంద్రంలోని సమస్యలను పరిష్కరించాలని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు అంపిలి ప్రశాంత్‌కుమార్ కోరారు. ఈ మేరకు వంబరవిల్లి గ్రామానికి మంగళవారం వచ్చిన సర్వశిక్షా అభియాన్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందజేశారు. డైరెక్టర్ స్పందిస్తూ భవిత కేంద్రాన్ని పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని ఏపీసీకి ఆదేశించారు.


సైకిల్ షెడ్ ప్రారంభం



సైకిల్ షెడ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కొత్తూరు: కుంటిభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో రూ. 30 వేలతో నిర్మించిన సైకిల్ షెడ్‌ను దాత, విశ్రాంతి ఉపాధ్యాయుడు సింహద్రి ఆనందరావు మంగళవారం ప్రారంభించారు. హెచ్‌ఎం ధర్మాన కృష్ణవేణి మాట్లాడుతూ... ఆనందరావుకు వస్తున్న పింఛన్ డబ్బులతో విద్యార్థుల సౌకర్యం కోసం సైకిల్ షెడ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు అగతముడి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పరుగులు



నరసన్నపేట: రావులవలసలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు



పొందూరు: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని ప్రజాప్రతినిధులు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాలు, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు.



సారవకోట: అంగూరులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కొత్తూరు: పొనుటూరులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం చేరువ



వృద్ధుడికి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- బాలసీమలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

నరసన్నపేట: అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువయ్యావని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ కార్యకర్తలు, పసుపు జెండాలు మోసిన వారికే పథకాలు అందించగా.. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాజకీయాలతో సంబంధం లేకుండా, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేయకపోయినా పథకాలు అందిస్తున్నామని చెప్పారు. చిక్కాలవలస సచివాలయ పరిధిలోని బాలసీమ, బసివలసల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. అలాగే నాలుగున్నరేళ్లుగా చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ సభ్యుడు చింతు అన్నపూర్ణ, బాలసీమ సర్పంచ్ ఆరంగి జోత్స్న, పార్టీ నాయకులు చింతు రామారావు, రాజాపు అప్పన్న, సురంగి నర్సింగరావు, ఆరంగి శ్రీను, పాగోటి గోవిందరావు, డబ్బీరు నారాయణదాసు, మొయ్యి లక్ష్మునాయుడు, సడగాన రవి పాల్గొన్నారు.

నేడు సుందరాపురంలో..

సుందరాపురం గ్రామంలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు చింతు రామారావు తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

ప్రజలకు కార్పొరేట్‌స్థాయి వైద్యం

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: పేదవర్గాల ప్రజలకు కార్పొరేట్‌స్థాయి వైద్య సేవలందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని చర్యలు తీసుకుంటున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం-1 గ్రామ సచివాలయం వద్ద ఆరోగ్యశ్రీ కొత్త స్మార్ట్ కార్డులను వైద్య సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.25 లక్షలకు ముఖ్యమంత్రి జగన్ పెంచారన్నారు. అన్ని ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు విస్తృత ప్రచారం చేయాలన్నారు. గంగువాడ పీహెచ్‌సీ వైద్యుడు శివకుమార్, ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, ఎంఎఫ్‌ఎంఎస్ డైరెక్టర్ వెంకటరమణ, ఈవో కుర్మారావు, సుధా, వరదరాజులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు అందజేస్తున్న తులసీవరప్రసాదరావు

కొత్తూరు: మహసింగి ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు నోట్‌పుస్తకాలు, అభ్యసన పరికరాలను మంగళవారం పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ముందస్తుగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పుచ్చ అప్పారావు, మాజీ సర్పంచ్‌లు లోతుగెడ్డ తాతబాబు, వెంకటకృష్ణ, కొత్తూరు ఉన్నత పాఠశాల చైర్మన్ వడమ శ్రీనివాసరావు, ఎంపీటీసీ మాజీ సభ్యులు కొయిలాపు సంజీవరావు, మోహనరావు, ఎద్దు లక్షణరావు, ఎండుల పాల్గొన్నారు.

సీఎం జగన్ పుట్టిన రోజున సేవా కార్యక్రమాలు



మాట్లాడుతున్న కృష్ణచైతన్య

నరసన్నపేట:

ఈ నెల 21వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య పార్టీ శ్రేణులకు సూచించారు. నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించి చర్చించారు. రక్తదానం, రోగులకు పండ్లు పంపిణీ చేయాలన్నారు. ఎవరెవరు ఏ కార్యక్రమాలు చేపడతారో తెలియజేయాలన్నారు. నరసన్నపేటలోని పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్, ఆస్పత్రిలో రోగులకు, వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తామని స్థానిక నాయకులు తెలిపారు. నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, సర్పంచ్ బూరల్లి శంకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు పాల్గొన్నారు.

• ప్రారంభానికి సిద్ధంగా..



నాడు: శిథిలమైన ఆరోగ్య ఉప కేంద్రం భవనం



నేడు: నూతనంగా నిర్మించిన భవనం

చిన్నకిట్టాలపాడు ఆరోగ్య ఉప కేంద్రం పూర్తిగా శిథిలమైపోయింది. దీన్ని గత పాలకులు కనీసం పట్టించుకోలేదు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతీ సచివాలయ పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయడంతో శిథిలమైన ఆరోగ్య ఉప కేంద్రానికి మహర్దశపట్టింది. పాతదాని స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించారు. పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది.

–సారవకోట